పెట్టడమే అలాంటి ఆ ఏర్పాటు చాలా బాగుంది. ఆ భవనంలో నేలంతా చక్కని మెత్తని, పెద్ద పెద్ద కార్పెట్లతో నింపి వుంది. ఏర్‌లైన్స్‌వారు మాకారాత్రి బస యిచ్చిన హోటల్ భవనంచూచి ఇది మహేంద్రలోకం కాదుగదా అని ఆశ్చర్య పోయాము అందమైన నగిషీ పనులతో ఆ బిల్డింగంతా భూతల స్వర్గంలావుంది. మాకు ఫ్లయిట్ డిలే అవడం కేవలం మాకాప్రాంతాలు సందర్శించే ప్రాప్తి ముందుటవల్లనేనని సంతోషించ గలిగాము. ఆ ఆనందం నిండిన మనసులతో మర్నాడు వుదయం బయల్దేరిన విమానంలో పదిగంటలకు జపానులోని ఒసాకాకు చేరాము ఒసాకాలోని "ఇండోనిప్పన్ కల్చరల్ ఏక్ఛేంజి సొసైటీవారు ఇండియా నుండి కల్చరల్ డెలిగేట్సుగా వెళ్ళిన మమ్మల్ని ఏర్‌పోర్ట్‌నుండి వారి కార్లల్లో వారివేదాంత సొసైటీకి తీసుకు వెళ్ళారు. అక్కడ మేము వారంరోజు లున్నాము. వారు మమ్మల్ని చాలా ఆదరాభిమానాలతో చూచి అతిధి మర్యాదలు చేశారు. ఆ రోజు సాయంత్రం మాకు వెల్‌కమ్ పార్టీ యిచ్చి ఫోటోలు తీసుకున్నారు. రుచి కరమైన వంటలతో మంచి డిన్నర్ యిచ్చారు. తర్వాత రోజుకో ప్రాంతానికి సైటీసీయింగ్‌కుతీసికెళ్ళేవారు క్యోటో. నారా రోబే. ఎక్స్‌పో 70 ప్రదేశం. అలా చుట్టు పట్ల చూడదగిన ప్రదేశాలకు హిల్‌స్టేషన్లకు, బౌద్ధారామాలకు తీసుకెళ్ళారు. నారాలోని అమితబుద్ధదేవాలయం చాలా బాగున్నది. చలవరాతి కట్టడంతో పెద్ద పెద్ద కారిడార్స్‌తో ప్రశాంతంగా వుంది ఆ దేవాలయ వాతావరణం ఆ బుద్ధ భగవానుని విగ్రహం చాలా ప్రశాంతంగా భక్తిభావాన్ని కలుగజేస్తూవుంది.

అలా సైట్ సీయింగ్‌కు వెళ్తున్నప్పుడు అక్కడి టూరిస్టు బస్సులు ఆకర్షణీయంగా వుండేవి. గైడ్సు ఎక్కువ మంది స్త్రీలు వారులౌడుస్పీకర్లతో ఆ ఎ. సి. బస్సులలో ఆ యా ప్రాంతాల జనావాస పరిసర ప్రాంతాలను వివరిస్తూ వర్ణిస్తూ. కబుర్లతో జోక్సుతో చిరునగవుతో తలవూగిస్తూ సరదాగా చెప్పుకు పోతుండే వారు మధ్య మధ్య జపాను భాషలో జానపద గేయాలు తియ్యగాపాడుతుండే వారు. ముచ్చటైన డ్రస్సులో చిరునవ్వుతో తమాషాగా తలవూగిస్తూ వారు వివరిస్తూంటే వాళ్ళనలాగే చూస్తూండాలనిపించేది. కోబే వెళ్ళేప్పుడు ఎత్తైన కొండలపై బస్సు వెళ్తుంటె చలి. పొగ పొగమంచు వున్నప్పటికి చుట్టూ మనోహరమైన ప్రకృతి దృశ్యాలు చక్కని పిటివాగులు, సుభ్రమైన రోడ్లుచూచి తీరాల్సిన దృశ్యాలు కోబేటవర్ ఎక్కితే. సిటీ అంతా చూడవచ్చు. చుట్టూ సముద్రం. హార్బర్ వగైరాలన్నీ కనిపిస్తాయి.

కొండల ప్రాంతాల టర్నింగ్స్ వద్ద. మిగతాచోట్ల రోడ్ల జంక్షన్స్‌లోను ఎత్తైన స్తంభాలకు పెద్ద గుండ్రని అద్దాలు అమ